

# ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి

రంగారెడ్డి ఏప్రిల్ 14(ప్రజాకలం ప్రతినిధి):

రంగారెడ్డి జిల్లా మంచాల మండలం చీదేడు గ్రామంలో ఆదివారం రాత్రి తాజా మాజీ సర్పంచ్ బైరిక రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన న్యాయవాది ఆకుల వెంకట్రామ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ప్రముఖమైన రాజ్యాంగంగా వర్ధిల్లుతుందని ఆయన అన్నారు. దాదాపు 75 సంవత్సరాలు గడిచినప్పటికీ ప్రస్తుత పరిస్థితులకు అనుకూలంగా భారత రాజ్యాంగం ఉండడం అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన కృషి ప్రధానమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రమాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర ఉన్నంతకాలం అంబేద్కర్ ఉంటారు..

## ఆయన ఆశయాలను ముందుకు తీసికెళ్లాలి

## అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పాలన.

ఖమ్మం ఏప్రిల్ 14(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం టౌన్ ఆదివారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, తాతా మధు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసికెళ్లాలని బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఖమ్మం లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం నామ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పాలన సాగించి, దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్ లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు. అంతేకాకుండా సచివాలయానికి కూడా ఆయన పేరు పెట్టడం జరిగిందన్నారు. నూతన పార్లమెంట్ కు ఆయన పేరు పెట్టాలని పార్లమెంట్ సాక్షిగా కేంద్రాన్ని డిమాండ్ చేసిన సంగతిని గుర్తు చేశారు. సమానత్వం కోసం, విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, ఆయన రూపొందించిన ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణా రాష్ట్రం వచ్చిందన్నారు .ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకెళదామని పేర్కొన్నారు. భారత్ చరిత్ర ఉన్ననాళ్లు అంబేద్కర్ చరిత్రలో నిలిచిపోతారని నామ అన్నారు. ఆ మహనీయుడు రాసిన రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుర్తు చేశారు. ఎంపి వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ అంబేద్కర్ బాటలో కేసీఆర్ నడిచారని అన్నారు. ఆయన స్ఫూర్తితో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించి, ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.



ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు ,మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మేయర్ పునుకొల్లు నీరజ, పార్టీ నాయకులు తాళ్లూరి జీవన్, పగడాల నాగరాజు, దిండిగాల రాజేందర్, బొమ్మెర రామ్మూర్తి, సుబ్బారావు, ఉప్పల వెంకట రమణ, చిత్తారు సింహాద్రి యాదవ్, శీలంశెట్టి వీరభద్రం,ముస్లిం మైనారిటీ నాయకులు తాజుద్దీన్, పార్టీ నాయకులు చెరుకుమల్లి రవి,వాకదాని కోటేశ్వరరావు, బెల్లం వేణు,మేకల సుగుణారావు, పలువురు కార్పొరేటర్లు జ్యోతిరెడ్డి, తదితరులతో పాటు నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.

# విద్యార్థులందరు ఉన్నత స్థాయికి ఎదగాలి

## విజ్ఞాన్ స్కూల్ ఆత్మీయ సమ్మేళనంలో బొర్రా రాజశేఖర్

## అంబేద్కర్ కు జయంతి సందర్బంగా నివాళి

వైరా ఏప్రిల్ 14 (ప్రజాకలం న్యూస్)

విద్యార్థులందరు ఉన్నత స్థాయికి ఎదగాలని తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ అన్నారు. వైరా టౌన్ లో ఉన్నటువంటి విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ లో ఆదివారం నిర్వహించిన పేరెంట్స్ ఆత్మీయ సమ్మేళనంలో



ఆయన ముఖ్య అతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన స్ఫూర్తితో పిల్లలందరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అలాగే నవోదయలో సీట్ సాధించిన విద్యార్థులు జే.పావని, కే. వరుణ్ తేజ్ లను సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కారస్పాండెంట్ జయప్రకాశ్ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి మా వంతు కృషి చేస్తమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దిలీప్, స్టాప్ పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతిని సేవా కార్యక్రమంతో జరుపుకోవడం అభినందనీయం

## వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు..

వైరా ఏప్రిల్ 13 (ప్రజాకలం న్యూస్)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహించటం అభినందనీయమని వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు పేర్కొన్నారు నీ తోడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను వైరా ఎనిమిదో వార్డు



బ్రాహ్మణపల్లిలో ఘనంగా నిర్వహించారు వైరాలో మురళీకృష్ణ హాస్పిటల్ ల్యాబ్ నిర్వాహకులు జాల పుల్లారావు, ప్రముఖ సంఘ సేవకులు ఉపాధ్యాయులు రామన అచ్యుతరావు కారు ట్రావెల్స్ వైకుంఠం తో పాటు పలువురు ఆర్థిక సాయంతో నీ తోడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నందిగామ మనోహర్ వృద్ధులకు వితంతువులకు వికలాంగుల కుటుంబాలకు భోజనం ప్యాకెట్లను అందజేశారు ఈ కార్యక్రమాన్ని వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు వృద్ధురాలు భోజనం ప్యాకెట్ అందించి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీ తోడు సేవలు అభినందనీయమని నీ తోడు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నందిగామనోహర్ ను అభినందించారు మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటనారాయణ, గ్రామ పెద్దలు పూర్ణ కంటి రామారావు, కన్నెగంటి నాగేష్, వరపర్ల సాంబశివరావు (సంసోను ) గ్రామస్తులు కోట వెంకటేశ్వర్లు, సుదర్శన్, సుందర్ రావు, బాలమర్తి నాగేశ్వరరావు, నీ తోడు సంస్థ సభ్యులు ముదిగొండ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో మహనీయులు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అతి పెద్దది..

## మహనీయునీ ఆశయానికి అనుగుణంగా యువత నడుచుకోవాలి..

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కొండలరావు



తల్లాడ ఏప్రిల్ 14 (ప్రజా కలం న్యూస్) :

ప్రజాస్వామ్యంలో మహనీయులు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్దదని తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు సూచించారు. ఆదివారం ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో జరిగే 133వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే వ్యవస్థలన్నీ నడుస్తున్నాయని తెలిపారు. సుదూర దృష్టితో ఆలోచించి ఆనాటి నుండి నేటి వరకు కూడా ఆ హక్కులు, విధులు రాజ్యాంగం ప్రకారమే జరుగుతున్నాయని గుర్తుచేశారు. దళితులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు, అందరికీ ఆమోద్యయోగ్యమైన రాజ్యాంగాన్ని రచించారన్నారు. యువత ఆ మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్సైను శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఎస్సై కొద్దిసేపు మహిళలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రావుల గోపి గౌడ్, ఏఆర్ కానిస్టేబుల్ గొడ్ల సురేష్, జర్నలిస్టులు గొడ్ల బాబురావు, కొత్తపల్లి విజయ్, ముఠామేస్త్రి గొడ్ల కిసింది, గ్రామస్తులు జి వెంకటరత్నం, ఇస్నపల్లి వెంకటయ్య, ఇస్నపల్లి శ్రీనివాసరావు, గొడ్ల రవి, రాకేష్, ప్రభాకర్, లక్ష్మణరావు, కృష్ణార్జున రావు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి నేరస్తులకు ప్రత్యేక కౌన్సిలింగ్ పట్టణ ఎస్ఐ సంధ్య

మధిర ఏప్రిల్ 14 ( ప్రజా కలం ప్రతినిధి )



మధిర గంజాయి కేసులలో గల పాత నేరస్తులపై ప్రత్యేక షీట్స్ ఓపెన్ చేసి వారిని పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది. రెండు రోజులకొకసారి వారిని పిలిపించడం మరియు వారి యొక్క మూమెంట్ ను తెలుసుకొనడం జరుగుతుంది. ఇదివరికి గంజాయి కేసులలో ఉన్నవారిని పగలు మరియు రాత్రి వేళలలో చెక్ చేయడం జరుగుతుంది. అదేవిదంగా రాత్రి మరియు పగటి వేళలో నిర్మానుష ప్రదేశాలు చెక్ చేయడం జరుగుతుంది. బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, మార్కెట్ యార్డ్, నిర్మానుష ప్రదేశాలు చెక్ చేయుచు అనుమానితులను పోలీసు స్టేషన్ కు తీసుకొనివచ్చి వారిని విచారించడం జరుగుతుంది. రాత్రి మరియు పగటి వేళలలో వాహనాల తనికీలు చేయడం ప్రత్యేకంగా గంజాయి తాగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలపై నిరంతరం నిఘా ఉంచి ప్రత్యేకంగా అట్టి ప్రదేశాలలో బ్ల్యూ కొల్ట్ మరియు పెట్రో కార్ వాహనాలతో పెట్రోలింగ్ చేయడం మధిర లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. గంజాయి ఎవరైనా తాగిన అమ్మిన వారిపై చట్టపరమైన ఖఠినచర్యలు తీసుకోబడును అని హెచ్చరించడమైనది.

# నారాయణపురం యూత్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు...



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 14 (ప్రజా కలం న్యూస్) :

తల్లాడ మండలంలోని నారాయణపురం ఇందిరానగర్ కాలనీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో భారతరత్న బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంక యాకోబు, కాలనీ పెద్దలు మాజీ జెడ్పిటిసి కంచెపు వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ రాము, పాస్టర్ శ్రీనివాస్, చాపలమడుగు లాజర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితుల అభ్యున్నత కోసం అంబేద్కర్ అనేక చట్టాలను తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు చలిగంజ్ ఎలమంద, తడకమళ్ళ పుల్లయ్య, సంఘసాని సామేలు, చెన్నూరి వెంకటేశ్వర్లు, కోట గోపాలు, బంక నాగేశ్వరరావు, సంఘసాని శ్రీను, ఇందిరానగర్ యూత్ చందు, నరేష్, కోట వంశి, అనకాపల్లి మాధవరావు, చెన్నూర్ రామకృష్ణ, చందు కోట వంశీ, కోట లక్ష్మణ్, నారపోగు చింటూ, బంక చంటి సంఘసాని కార్తీక్, కాంపల్లి పండు, బంక రాము, కాంపల్లి రాజా, కాంపెల్లి సూర్య, కాంప్లె తంబి, సంఘసాని శ్రీహరి, సంఘసాని ప్రవీణ్ కుమార్, బంక యాకోబు, బంక నాగేశ్వరరావు,బంక చంటి, జుంజూనూరి ఆనందరావు, కాంపల్లి సాయి, కంచెపోగు నరసింహారావు, తడికమళ్ళ రాఘవులు, కంచెపొగు నాగేశ్వరరావు, చాపలమడుగు సాయికుమార్, తడకమళ్ళ ప్రశాంత్, నంద్రు రమేష్ కుమార్ నారాయణ రెడ్డి వారు అరటి పండ్లు స్వీట్ స్పాన్సర్ చేశారు. ఇందిరానగర్ యూత్ నారాయణపురం సభ్యులు పాల్గొన్నారు.

### అంబేద్కర్134వ జయంతి వేడుకలను దళిత ప్రజా సంఘాల ఘనంగా నిర్వహించారు

# భారత రాజ్యాంగ రక్షణకు ప్రజాసంఘాలన్ని ఉద్యమించాలి: ఆచార్య బన్న అయిలయ్య.

నర్సంపేట ఏప్రిల్ 14, ప్రజాకలం ప్రతినిది

సామాజిక అసమానతులపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకలను దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్ దీప్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య విచ్చేశారు, అతిథులుగా డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు, నర్సంపేట జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ గోపాల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు, టిపిసిసి నెంబర్ పెండెం రామానంద్, ఫోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ చిలువేరు రజిని భారతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రపంచ మేధావి భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు మన దేశానికి అందించిన సేవలు మరువలేనివి అన్నారు. దళిత ప్రజా సంఘాల నాయకులు పట్టణంలోని అమరవీరుల స్థూపం నుండి పాకాల సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశంలోని సామాజిక అసమానతలు, అస్పృశ్యత, అవిద్యను రూపుమాపడానికి అంబేద్కర్ గారు తన కుటుంబాన్ని ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా జీవితాంతం పోరాడిన యోధుడు అని అన్నారు, అంబేద్కర్ అంటే ఒక ఆశయం, ఒక పోరాటం, ఒక యుద్ధం, ఒక జ్ఞానం అని ఈరోజు ప్రపంచమంతా అంబేద్కర్ ఆలోచనలు ఆయన రచనలు ఆయన చూపిన మార్గం వైపు నడవడానికి సిద్ధమవుతుందని, ఆధునిక ప్రపంచంలో 21వ శతాబ్దపు మార్గదర్శకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తాం అనే ఆలోచనలు భారత సమాజానికి శ్రేయస్కారం కాదని ఆ ఆలోచనలు తిప్పికొట్టడానికి ప్రజాసంఘాలన్నీ ఒక్క తాటిపై నడవాలని పిలుపునిచ్చారు. సమాజం అభివృద్ధి చెందడానికి చదువు ఒకటే మార్గం అని చదువు ద్వారానే అన్ని సమస్య లు పరిష్కారం అవుతావని సూచించారు. ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల జేఏసీ నాయకులు గుంటి వీర ప్రకాష్ కోట డేవిడ్ తడుగుల విజయ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సేవా సంస్థలు మహిళా సంఘాలు విద్యార్థి సంఘాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని రాజేందర్ ఓర్సు తిరుపతి కౌన్సిలర్ విజయ్ బాణాల శ్రీనివాస్ మాదాసి రవి గాజుల రమ తేజావత్ పద్మ భాయ్ నూనె పద్మ అమల. రిటైర్డ్ ఎంఈఓ గంజి లక్ష్మీనారాయణ దళిత రత్న బోట్ల కేదారి మాల మహానాడు రాష్ట్ర కమిటీ సభ్యులు బందెల రామస్వామి గొర్రె రామస్వామి ఉపాధ్యాయ సంఘం నాయకులు రఘుపతి మాల మహానాడు ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు ధార గణేష్ గుంటి శ్రీనివాస్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్ జీతం నాయక్ భద్రయ్య నాయక్. ఆనంద్( కరెంటు డిపార్ట్మెంట్) సీనియర్ సిటిజన్స్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి ఎమ్మార్పీఎస్ నాయకులు కట్ల రాజశేఖర్, మాల మహానాడు పట్టణ అధ్యక్షులు గుణిగంటి ఈశ్వర్ మండల అధ్యక్షులు గద్ద ఎల్లయ్య ఆదివాసి సంఘం నాయకులు కల్తీ ఎల్లయ్య సిపిఎం నాయకులు హనుమకొండ శ్రీధర్ కుమారస్వామి సిపిఐ నాయకులు అక్క పెల్లి రమేష్ పంజాల రమేష్ ఆర్ పి ఐ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య స్వేరో నాయకులు ఇసాక్ మంద ప్రభాకర్ మహిళా సంఘ నాయకురాలు వేల్పుల సునీత గుంటి ప్రమీల, గద్ద జ్యోతి నూనె స్వరూప వాణి విద్యార్థి సంఘం నాయకులు చిత్తం సిద్దు పార్థసారథి, యాదవ సంఘం నాయకులు ఆబోతు రాజు బాబు రాజు యాదవ్ దళిత ప్రజాసంఘాల నాయకులు శ్రీకాంత్, బోనాల భాస్కర్ అణగారిన వర్గాల పోరాట సంఘం నాయకులు దళిత రత్న , అందే రవి ప్రభుత్వ ఉపాధ్యాయులు కవి రచయిత కాసుల రవికుమార్ కప్పల కుమారస్వామి మారు వెంకటస్వామి, నేతకాని మాల సంఘం నాయకులు లక్ష్మణ్ ,సురేందర్ గౌడ సంఘం నాయకులు పంజాల రాజు కుల సంఘ పెద్దలు మాదాసి సదానందంతదితరులు పాల్గొన్నారు.

# కబ'ఢీ' షురూ...!

## - అంతర్ జిల్లాల స్థాయిలో పోటీల నిర్వహణ

## - కబడ్డీ కూతతో పోటీలను ప్రారంభించిన దయాకర్ రెడ్డి.

పాలేరు ఏప్రిల్ 14(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి శ్రీరామనవమికి మూడురోజుల ముందే పాలేరు



నియోజకవర్గంలో ఆహ్లాద వాతావరణం నెలకొంది. కూసుమంచి మండలం జీళ్లచెర్వుకు చెందిన పొంగులేటి యువసేన కమిటీ ఆధ్వర్యంలో అంతర్ జిల్లాల స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఆదివారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కబడ్డీ కూత కూసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామీణ క్రీడ కబడ్డీకి తొలి ప్రాధాన్యత ఇస్తూ పోటీలకు శ్రీకారం చుట్టిన కమిటీ సభ్యులను అభినందించారు. ఆహ్లాద వాతావరణంలో పోటీలను ముగించాలని కోరారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం ఉంటుందని దయాకర్ రెడ్డి హామీ ఇచ్చారు.

